విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలి: పుప్పాల

విశాలాంధ్ర-పెదకాకాని : కార్మిక సంఘాన్ని బలో పేతం చేయాలని ప్రతి ఒక్క కార్మికుని సంఘంలో చేర్చుకొని సభ్యులకు బాసటగా నిలవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన పెద కాకానిలో శుక్రవారం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ జరిగినది. దేవళ్ల ఆంజనేయులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పుప్పాల సత్య నారాయణ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరగనున్న జాతీయ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) మహా సభలలో 26వ తేదీన జరిగే కార్మిక ప్రదర్శన విజ యవంతం చేయాలని, ఆ తదుపరి 27, 28 తేదీలలో మహా సభలు జరుపుకొని జాతీయ స్థాయి నాయ కత్వాన్ని ఎన్నుకొని సంక్షేమ బోర్డును కాపాడుకోవా లన్నారు. పెండింగ్‌లో ఉన్న 32 వేల క్లైములకు నిధులు మంజూరు చేయాలని, జీవో నెంబర్ 17 ద్వారా దొడ్డి దారిన దారి మళ్లించిన నిధులను ప్రభుత్వం సంక్షేమ బోర్డులో జమ చేయాలని, పెరుగుతున్న స్టీలు, సిమెంటు, ఇసుక, కలప తదితర నిర్మాణరంగ సామాగ్రి ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రెసిడెంట్‌గా బొట్టు శ్రీనివాసరా వును, కార్యదర్శిగా ఒగ్గు కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా కట్టెబోయిన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా తాడిశెట్టి వెంకటరామయ్య, కోశాధికారిగా తోట చిన్న సాంబశివరావులతోపాటు మరో 8 మందిని ఆఫీస్ బేరర్స్‌గా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో దానబోయిన సాంబశివ రావు, ఆరుదల భావనారాయణ, ఆరుదల అంక బాబు, లంక ఆనంద్, కొంగల కోటేశ్వరరావు, ఆత్మకూరు రామ్మూర్తి, ఉమామహేశ్వరరావు, మైలా శీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హక్కులు సాధించే వరకూ పోరు
ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ హనుమంతరావు

విశాలాంధ్ర-గుంటూరు : ఎంతోమంది త్యాగమూర్తుల కృషి ఫలితంగా ఫలించిన హక్కులను సాధించుకునేంత వరకు అందరూ కలిసికట్టుగా పోరాడాలని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు పిలుపునిచ్చారు. వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్డే బాలయ్య ఆధ్వర్యంలో జీజీహెచ్‌లో చేపట్టిన ధర్నా శుక్రవారం నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ హనుమంతరావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్యలు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా ధర్నా చేస్తున్నామని, అయితే జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, ఏడీ నాగేశ్వరరావులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ఇది మంచి పద్ధతి కాదని వారిని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించమని తాము శాంతియుత పద్ధతిలో ధర్నా చేపడుతున్నామని, ఇదే నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తే సమ్మె చేయడానికి కూడా తాము వెనకాడమని హెచ్చరించారు. మావి గొంతెమ్మ కోర్కెలు కాదని, న్యాయమైన, చట్టపరమైన డిమాండ్లు అని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ఎంత నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన వాటిని సాధించుకునే సత్తా ఏఐటీయూసీకి ఉందని చెప్పారు. ఈ ధర్నాలో బ్రాంచ్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వి.రాంబాబు, కోశాధికారి కె.వెంకటకృష్ణ, సహాయ కార్యదర్శి వి.నాగరాజు, బ్రాంచ్ నాయకులు ఆర్.రవిశంకర్, ఆర్.కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ బీ, సీహెచ్ కృష్ణ, బి.కుమార్ రాజా, కె.జ్యోస్నా, భూలక్ష్మీదేవి, డి.లక్ష్మీ, మంగమ్మ, ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో బాదుడే బాదుడు కార్యక్రమం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లి గ్రామంలోని అమరావతి మెయిన్ రోడ్ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి సాయిబాబా గుడి వరకు టీడీపీ ఉండవల్లి గ్రామ అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు, గుంటూరు పార్ల మెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం 8వ రోజు జరిగింది. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచు తూ వైసీపీ పాలనలో పెరిగిన పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరలు, పెరిగిన కరెంట్ చార్జీలు గురించి, గ్యాస్ ధరల గురించి వివరిస్తూ ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి శేషు, దొప్పలపూడి జ్యోతిబసు, కళ్ళం రాజశేఖర రెడ్డి, గాదె శ్రీనివాసరావు, గరిక రాంబాబు, షేక్ ఖాసింబాబు, లీలా కృష్ణ, వల్లభాపురం శంకర్, జెముడుగాని రత్తయ్య, కునపురెడ్డి రమేష్, రెంటపల్లి రాజేష్, గుడిపూడి కిరణ్, గాదె బాసివిరెడ్డి, దాసరి కృష్ణ, కళ్ళం చేతన్ రెడ్డి, వంగా నరేంద్ర, గుడిపూడి కిరణ్, షేక్ నూరుద్దీన్, సందు కొటేశ్వరమ్మ, తెనాలి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

శృంగారపురంలో రీ సర్వే పరిశీలన

విశాలాంధ్ర-దుగ్గిరాల : జిల్లాలో 5.5 లక్షల ఎక రాలు రీ సర్వే విజయవం తంగా చేశారని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజ కుమారి అన్నారు. మండల పరిధిలోని శృంగారపురంలో శుక్రవారం ఆమె సందర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష సర్వేలు మండల అధికారులతో కలిసి వెళ్లి రైతుల భూములు సందర్శించి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంట పొలాల్లో వేసిన హద్దు రాళ్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 5.95 లక్షల ఎకరాలు ఉందని, సీఆర్‌డీఏ గ్రామాల పరిధిలో తొలగించగా మిగిలినది 55 వేల ఎకరాల్లో రీ సర్వే చేస్తారన్నారు. రైతులు ముందుకు వచ్చి స్వచ్ఛమైన రెవెన్యూ రికార్డుల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, తహశీల్దార్ కె.మల్లేశ్వరి, కోటిరెడ్డి, సర్వేయర్ రూప్ల నాయక్, వీఆర్‌ఓ బి.శ్రీనివాసరావు, మండల సర్వేయర్ గోపాల్ రావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొండూరు ముత్తయ్య, సర్పంచ్ సంధ్యారాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు : నగరపాలక సంస్థ చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పక్కాగా పాటించాలని, పనులను ఇంజినీరింగ్ అధికారులు నేరుగా పరిశీలించాలని నగర కమిషనరు కీర్తి చేకూరి అదేశించారు. శుక్రవారం కమిషనరు తమ పర్యట నలో భాగంగా నల్ల చెరువు రోడ్‌లో నిర్మాణంలో ఉన్న రామనామ క్షేత్రం రోడ్ కల్వర్ట్, నిర్మాణం జరిగిన సీసీ డ్రైన్, సంపత్ నగర్ పార్క్‌లోని స్కేటింగ్ రింగ్‌ని అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రామ నామ క్షేత్రం రోడ్ కల్వర్ట్, మెయిన్ రోడ్‌లో నిర్మాణం చేసిన సీసీ డ్రెయిన్ కొలతలను ఎం.బుక్ ప్రకారం ఉన్నది లేనిది పరిశీలించి, డ్రైన్ నాణ్యతను రీ బౌండ్ హ్యామర్‌తో తనిఖీ చేశారు. పనుల వివిధ స్టేజిలను ఎం.బుక్‌లో రికార్డు చేయాలని, అన్నిదశలలోను జరిగే పనులను ఫోటోలతో ఫైలు మెయింటైన్ చేయా లన్నారు. పనుల్లో నాణ్యతా లోపాలు గుర్తిస్తే కాంట్రాక్ట ర్‌తో పాటు ఇంజినీరింగ్ అధికారులు, ఎమి నిటి కార్యదర్శులపై చర్యలు తప్పవని హెచ్చ రించారు. టెండర్ పొంది అగ్రిమెంట్ ప్రకారం పనులు పక్కాగా జరగాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేసేలా ఎమినిటి కార్యద ర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సంపత్ నగర్ పార్క్‌లో ఏర్పాటు చేసిన స్కేటింగ్ రింగ్‌ని పరిశీలించి, చుట్టుపక్కల పరిసరాల పిల్లలకు ఆటవిడుపు కేంద్రంగా పార్కును అభివృద్ధి చేయాలని ఆదేశించారు. స్కేటింగ్ రింగ్‌ని కాంట్రాక్టర్ ద్వారానే మరమత్తులు చేపట్టేలా చూడా లన్నారు. కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, ఎస్ఈ భాస్కర్, ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈఈ రమేష్ బాబు, ఏఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి విద్యావంతులు కావాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఫిరంగిపురం : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా వకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి విద్యావంతులు కావాలని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి విద్యార్థులకు సూచించారు. మండలంలోని మునగపాడులో జడ్పీ హైస్కూల్‌ను గురువారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న విద్యా వసతులపై ఆరా తీశారు. నాడు-నేడు పథకం లక్ష్యాలను వివరించి గోరు ముద్ద ద్వారా విద్యార్థులకు ప్రతి రోజు అందించే మెనూ సదుపాయలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ తల్లి మాబూబి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కండ్రికలో మృతి చెందిన కసుకుర్తి పెదకాటయ్య కుటుంబ సభ్యు లను అలాగే రోడ్ ప్రమాదంలో మృతి చెందిన ఫిరంగిపురం కొత్తపేటకు చెందిన సుందరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. ఈ కార ్యక్రమంలో మండల వైసీపీ నాయకులు మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, మున్నంగి సుధాకర్‌రెడ్డి, తియ్యగూర అంజిరెడ్డి, తుపాకుల కృష్ణ, గంధూళి మస్తాన్ వలి, షేక్ షరీఫ్, షేక్ ఖాజావలి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయ సంపాదకులు సి.రాఘవాచారి



విశాలాంధ్ర-తెనాలి : ప్రభుత్వాలను, సమాజాన్ని మేల్కొల్పే సంపాదకీయాలు రాసి పాఠకుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు జీవితాంతం నిరం తరం కృషి చేసిన ఆదర్శప్రాయ సంపాదకులు చక్ర వర్తుల రాఘవాచారి అని వక్తలు శ్రద్ధాంజలి ఘటిం చారు. తెనాలి బొల్లిముంత ఫౌండేషన్ హాలులో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాఘవాచారి మూడవ వర్ధంతి సభ జరిగింది. పాత్రికేయ మిత్రు లు, అభిమానులు వివిధ పార్టీల శ్రేణులు పాల్గొ న్నారు. సభకు సీనియర్ పాత్రికేయులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నమ్మిన ఆశ యాలు, సిద్ధాంతాల కోసం కట్టుబడి పని చేసిన త్యాగశీలి రాఘవాచారి అన్నారు. ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలలో కూడా వందలాది సంపాదకులను, పాత్రికేయులను తయారు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. వామపక్షం, ప్రేమ పక్షం ఆయన స్వంత మని, జర్నలిజానికి వన్నెతెచ్చిన మహో న్నతుడుగా పేర్కొన్నారు. నైతిక విలువలకు కట్టుబడి సంపాదకీయాలు రాసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. అణువణువున కమ్యూనిస్టు భావా జాలాన్ని పుణికి పుచ్చుకున్న రాఘవాచారి జీవితం చివరి వరకు కమ్యూనిస్టుగానే జీవించారన్నారు. చరిత్ర ఉన్న ప్రతి అంశాన్ని పరిశీలించే తత్వం ఆయనకి ఉందన్నారు. ఆయన రాసిన సంపాదకీయాల ప్రభా వం సమాజంపై ఉండేదని చెప్పారు. ఆయన నైపు ణ్యాన్ని నేటితరం పాత్రికేయులు ఆచరిం చాలన్నారు. సీనియర్ పాత్రికేయులు ప్రకాశరావు మాట్లాడుతూ రాఘవాచారి బహుభాషా కోవిదులని, శక్తి, యుక్తి సమాజంపై అవగాహన అంకిత భావమే కమ్యూనిస్టు భావజాలంపై నడిపించిందని చెప్పారు. తెలుగు బాషాభివృద్ధికి ఆయన విశేష కృషి చేశార న్నారు. జర్నలిజంలో ఆయన ఎంతో ప్రతిభ చూపా రని, జర్నలిజం స్వేచ్ఛ కోసం పరితపించారని, హక్కుల కోసం పోరాడారని వివరించారు. రాఘవాచారి జీవి తాన్ని ఆదర్శంగా ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. సభా ప్రారం భంలో ఆయన చిత్రపటానికి పాత్రికేయులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్ర మంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఎల్రక్టానిక్ మీడి యా కార్యదర్శి మార్కండేయులు, సునిల్, సుధాకర్, సుధీర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలను సందర్శించిన అధికారి

విశాలాంధ్ర-గుంటూరు : మున్సి పల్ కార్పొరేషన్ చౌత్రాలోని ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశా లను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎం.డి.ఖాసిం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థు లకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయిని అతహరున్నీసాకు పలు సూచనలు చేశారు. సీబీఏ పరీక్షలకు సంబంధించిన ఓఎంఆర్ షీట్లను సురక్షితంగా ఉంచాలని విద్యార్థులు అందరూ పరీక్ష రాసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జంగాల ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌లో భోజనం

విశాలాంధ్ర-తాడేపల్లి : నులక పేటలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద శుక్రవారం ప్రజలకు 76వ రోజు భోజనం అందజే శారు. మారుతి ఫౌండేషన్ అధినేత, టీడీపీ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశి వరావు వారి సహకారంతో నులకపేట అన్న కాంటీన్‌లో భోజనం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు పట్టెడన్నం పెట్టేందుకు నారా లోకేష్ ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్‌లో భోజనం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడేపల్లి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాగులు మీరా, టౌన్ మహిళా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, మహిళ ప్రధాన కార్యదర్శి ఊర్మిళ, ఆదిలక్ష్మి, టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి తోటకూర వెంకన్న, మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కాసింబాబు, లీలా కృష్ణ, మైనార్టీ సెల్ చాంద్ భాషా, క్రిస్టియన్స్ అక్కల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర-వేమూరు : వేమూరులో మైనర్ బాలికపై అత్యాచారం చేసి గర్భవతిని చేసిన నిందితుడు వంశీపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు బాపట్ల డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం వేమూరులో బాధితురాలు గృహాన్ని సందర్శించి కేసు దర్యాప్తు గురించి విచారణ చేశారు. బాధితురాలు చికిత్స పొందుతున్న వైద్యశాలనూ సందర్శించి వైద్యులతో మాట్లాడారు. విచారణ వేగవంతం చేశామని, అన్ని వివరాలతో నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరుపరుస్తారని అన్నారు. నిందితుడికి చట్టపరంగా శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆడపిల్ల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, బాలికల నడవడిపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. అమాయకమైన పిల్లలను యువకులు మాయమాటలు చెప్పి విధమైన నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఇటువంటి చర్యలపై పోలీసులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు డీఎస్పీ వివరించారు. డీఎస్పీతో పాటు సీఐ కళ్యాణ్ రాజ్, ఎస్సై చౌడయ్య నేరం జరిగిన ప్రదేశాలను పరిశీలించి విచారణ చేశారు.

పేదలకు వైద్యశిబిరాలు ఉపయుక్తం

విశాలాంధ్ర-తెనాలి : ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగకరం అని నందివెలుగు సర్పంచ్ దూళిపాళ్ళ పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఈనెల 6న భీష్మ ఐకేర్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో తన్నీరు చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరం, ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ పేద వాడికి మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు దూళిపాళ్ళ దుర్గాప్రసాద్, హాస్పిటల్ నిర్వాహకులు బండ్లమూడి రాజేష్, ట్రస్టు వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్, అగస్తేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మన్ తన్నీరు వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ ఛైర్మన్ తోటకూర వసంతరావు, బొంతు నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెదపాలెంలో ప్రకృతి వ్యవసాయం పరిశీలన

విశాలాంధ్ర-దుగ్గిరాల : పంటలకు ఎటువంటి ఎరువులు, పురుగు మందులు వేయకుండా ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తగ్గించి పర్యావరణాన్ని రక్షించుకోవాలని జిల్లా డీపీఎం అధికారిని దూళ్ళ రాజకుమారి అన్నారు. మండల పరిధిలోని పెదపాలెంలో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన పంటలను శుక్రవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ బృందం పరిశీలించారు. పది రకాల ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన పంటలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణ ప్రసాద్ ఇంటి ఆవరణలో భాగంలో ఉన్న ఆవులను, ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ఎరువులు వాడటం వలన అనేక రోగాల బారిన పడుతున్నార న్నారు. జిల్లాలో 14 ఎకరాల్లో 13,265 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శిరీష, ఏఈఓ శ్రీనివాసరావు, కె.జయ, పాటిబండ్ల కృష్ణప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రేపు గుండె జబ్బుల వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు : ఎస్‌హెచ్‌ఓ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన గుండె జబ్బుల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బ్రాడిపేటలోని ఎస్‌హెచ్‌ఓ బిల్డింగ్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో కార్డియోలజిస్ట్ డాక్టర్ కమలాకర్ కొనరాజు పాల్గొంటారన్నారు. అవసరమైన వారికి ఇసీజీ ఉచితంగా తీస్తామన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : యనమదల గ్రామంలోని గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మొదటి వార్షిక విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన అడిషనల్ ఎస్పీ డీఎస్ మహేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు విద్యార్థుల జీవితాన్ని నిలువెల్లా నాశనం చేస్తాయన్నారు. అందువలన మత్తు పదార్థాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ మత్తు పదార్థాలకు వ్యసనమై కొందరు విద్యార్థులు ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటే మరికొందరు మొబైల్ ఫోన్‌లకు బానిసలవుతున్నారని తెలియజేశారు.

రేపు కార్తీక సమారాధన

విశాలాంధ్ర-గుంటూరు : కార్తీక మాసం సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక సమారాధన ఈ నెల 6వ తేదీ ఆదివారం అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో నిర్వహిస్తున్నామని బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు ఆర్.లక్ష్మీపతి తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ఏకాదశ రుద్రాభిషేకం, కార్తీక దామోదర పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, లలితా పారాయణ, పిల్లలకు, స్త్రీ పురుషులకు వివిధ రకాలైన ఆటల, పాటల పోటీలు, తంబోలా, సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సమారాధన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్తీక సమారాదన కార్యక్రమంలో బ్రాహ్మణ బంధుమిత్రులు సపరివారంగా పాల్గొని బ్రాహ్మణ ఐక్యతను కాపాడాలని కోరారు.

జీజీహెచ్‌లో ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు : బతుకుపై ఆశలు వదు లుకున్న 23 ఏళ్ల రోగికి ఆధునిక పద్ధతుల్లో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడారు. బాపట్ల జిల్లా నందిరాజుతోటకు చెందిన 23 ఏళ్ళ పి.వంశీ కృష్ణ ఊపిరితిత్తులు.. గుండెలో నీరు చేరడంతో గత నెల 25వ తేదీన ఆసుపత్రిలో చేరారు. ఈ నేపధ్యంలో డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రమ రోగిని పరిశీలించి పరీక్షలు చేశారు. ఊపిరితిత్తులు, గుండెలో నీరు చేరడంతో లెన్స్‌కు ఫ్లోరా పొర మధ్య రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నెల 3వ తేదీన డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రమ వారి బృందంతో పాటు అనస్తిషియా హెచ్‌ఓడి డాక్టర్ విష్ణు, మహేష్ ఎలాంటి కోత, కుట్టు లేకుండా రంధ్రాన్ని థోరాకోస్కోపి ద్వారా శస్త్రచికిత్స చేసి విజయవంతం చేశారు. దీంతో ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, రెండు మూడు రోజుల్లో ఇంటికి పంపిస్తామని సిటి సర్జరీ హెచ్‌ఓడి డాక్టర్ డి.కళ్యాణి, డాక్టర్ రమలు తెలిపారు. రోగికి సకాలంలో పరీక్షలు చేసి విజయవంతంగా శస్త్రచికిత్స చేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అభినందించారు.

పశు పెంపకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-పొన్నూరు : మండల పరిధిలోని మామిళ్ళపల్లి, జూపూడి గ్రామాలలో శుక్రవారం జరిగిన జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు ఎంపీడీవో బి.శేషమాంబ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పశుసంపద ద్వారా పాల ఉత్పత్తిని వృద్ధి చేయడం ద్వారా మహిళఆర్థికంగా పురోభివృద్ధి కావచ్చునని పేర్కొన్నారు. ప్రధానంగా మహిళలు దీనిపై దృష్టి సారించాలని తద్వారా మహిళా సాధికారిక సాధించవచ్చని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి సర్పంచి జాలాది యానాదిరావు, జూపూడి సర్పంచి, పీఓపీఆర్డీ గ్రామ సర్పంచి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వెటర్నరీ డాక్టర్ రవికిరణ్, డ్వాక్రా సీసీ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి యస్.నిరంజన్ రావు, పాలవెల్లువ కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్లలో బాదుడే బాదుడు

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని వెనిగండ్లలో శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. పేదలపై జగన్ ప్రభుత్వం మోపుతున్న పన్నుల భారాన్ని గురించి, పెరిగిన నిత్యవసర ధరల గురించి, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల గురించి తెలియజేయటానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. వైసీపీ ఆధిపత్యం గల ఈ గ్రామంలో గత ప్రభుత్వం సుమారు రూ.20 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు. కానీ నేడు ఈ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ గ్రామంలో ఏ రోడ్డు చూసినా అది గతంలో మేము వేసినవేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు ప్రారంభం

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో ప్రైవేట్ వ్యాపారులు పత్తి కొనుగోలును ప్రారంభించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పత్తి పంట చేతికి వచ్చింది. గడచిన కొద్ది రోజులుగా కూలీలు పత్తిని తీస్తున్నారు. క్వింటా పత్తి రూ.7 వేల నుంచి రూ.7300 వరకు ధర పలుకుతుంది. నాణ్యతను బట్టి వ్యాపా రులు ధరను నిర్ణయిస్తున్నారు. గ్రామాలలో పత్తి కొనుగోలు దృశ్యాలు కనిపి స్తున్నాయి. ఈ ఏడాది 7742 ఎకరాలలో రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. మార్కెట్ యార్డులలో సీసీఐ ద్వారా జరగవలసిన పత్తి కొనుగోలు ప్రారంభం కాలేదు. ప్రైవేటు వ్యక్తులు అధిక ధర ఇవ్వటంతో రైతులు ఉన్నపలంగా పత్తిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.

ఉద్యాన శాఖ అధికారి క్షేత్ర పర్యటన

విశాలాంధ్ర-తాడికొండ : కంతేరు గ్రామంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్.సుజాత శుక్రవారం క్షేత్ర పర్యటన చేశారు. గ్రామంలో రైతులు వేసిన మిరప పంటను పరిశీలించారు. తెగుళ్లపై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. రైతులతో ముఖాముఖి సంభాషించారు. క్షేత్ర పర్యటనలో మండల ఉద్యానశాఖ అధికారి అశోక్ రెడ్డి, సహాయకులు పార్థసారథి, రైతులు పాల్గొన్నారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిస్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో ఆదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

గుంటూరు జిల్లా : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 21-3-53, రాజాబిల్డింగ్, మొదటి అంతస్తు, ఎన్‌కెపి వీధి, గుంటూరు-522 003, గుంటూరు జిల్లా. ఎ.పి. **ఫోన్ : 0863-2356700. తేది : 16-11-2022, సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు.**

చెరుకుపల్లి: 9677 9793 9903 9985 10015 10018 10019 10020 10022 10024 10116 10176 10396 10398 10400 10439 10459 10486 10494 10507 10509 10516 10519 10532 10542 10551 10575 10581 10588 10632 10636 10641 10643 10644 10685 10718 10728 10733 10735 10740 10761 10771 10781 10803 10817 10820 10821 10826 10861 10863 10891 10894 10911 10926 10927 10937 10943 10963 10980 10983 10985 10991 11003 11018 11023 11024 11025 11032 11086 11095 11122 11128 11146 11157 11158 11163 11191 11202 11213 11220 11232 11233. **చిలకలూరిపేట:** 7066 7078 7103 7123 7152 7186 7215 7233 7301 7324 7334 7350 7375 7395 7437 7438 7533 7568 7570 7645 8180 8181 8182. .**గుంటూరు:** 12091 12691 12763 12904 13035 13225 13231 13279 13288 13290 13292 13301 13312 13320 13353 13370 13391 13462 13469 13485 13594 13654 13659 13708 13727 13828 13829 13854 13868 13883 13887 13900 13904 13915 13918 13957 13969 13971 13987. **పిడుగురాళ్ళ:** 6791 6834 6840 6843 6925 6943 6950 6969 6996 6997 7012 7063 7072 7073 7120 7126 7127 7133 7136 7142 7198 7203 7211 7221 7223 7266 7315 7338 7349 7373 7386 7390 7392 7424 7428. **రేపల్లె:** 2566 3948 4645 4736 4998 5234 5270 5364 5407 5419 5558 5666 5791 5795 5871 5902 5942 5951 6096 6117 6136 6138 6154 6155 6156 6241 6268 6326 6350 6475 6509 6523 6625 6634 6653 6676 6726 6841 6883 6892 6913 6916 6927 6934 6970 6975 6976 6983 6986 7004 7009 7019 7023 7026 7028 7032. **సత్తెనపల్లి:** 4768 5087 5179 5262 5398 5550 5574 5639 5680 5705 5706 5803 5841 5842 5857 5875 5876 5893 5898 5899 5900 5920 5924 5937 5941 5961 5964 5968 5986 6012 6028 6041 6059 6099 6100 6107 6112 6120 6150 6166 6179 6181 6182 6189 6195 6209 6222 6223 6241 6243 6249 6250 6251 6257 6261 6264 6265 6273 6305. **తెనాలి:** 2896 2914 2960 2968 3002 3034 3068 6045 6209 6693 6770 6797 6806 6823 7220 7470 7476 7486 7496 7502 7503 7507 7513 7545 7548 7549 7572 7620 7623 7632 7697 7716 7742 7747 7753 7754 7779 7783 7791 7819 7844 7848 7875. **వినుకొండ:** 6703 7335 7471 7883 7908 7909 7912 7915 7917 7928 7938 7948 7966 8012 8030 8066 8072 8083 8092 8128 8129 8134 8136 8140 8159 8160 8178 8185 8188 8195 8215 8222 8229 8233 8238 8273 8276 8323 8333 8340 8341 8342 8353 8414 8417 8428 8441 8496 8522 8611 8621 8643 8650 8652 8696 8712 8716 8717 8722 8731.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లేదా రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్పుటకు కంపెనీ వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 15-11-2022వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 05-11-2022 విజయవాడ. అథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

ఎస్ఆర్ఎంలో సైన్స్ అకాడమీ వార్షిక సదస్సులు
ఐఐటీ, ఐఐఎస్సీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం ఉదయం ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సదస్సులు ప్రారంభమయ్యాయి. ఏపీజే అబ్దుల్ కలామ్ ఆడిటోరియంలో అకాడమీ ప్రెసిడెంట్ ఆచార్య ఉమేష్ వాగ్మారే జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో వాగ్మారే అకాడమీ లక్ష్యాలు, ప్రగతిని వివరించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ పురోగతి ప్రచారం కోసం అకాడమీ పరంగా జరుగుతున్న కృషిని వివరించారు. అనంతరం అకాడమీలో సభ్యత్వం తీసుకున్న ప్రతినిధులను ప్రకటించారు. వార్షిక సదస్సులకు ఆతిథ్యం ఇస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ... 88వ వార్షిక సదస్సుల నిర్వహణకు అవకాశం ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బోధన, పరిశోధనలకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పెద్దపీట వేస్తుందన్నారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కే అరోరా మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ఐఐటీ, ఐఐఎస్సీలతో పాటు ప్రతిష్ఠాత్మక విద్యా, పరిశోధన సంస్థల నుంచి పెద్ద మొత్తంలో ప్రతినిధులు హాజరు కావడం విశేషమన్నారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ కార్యదర్శి రెనీ మోజస్ కోరారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ... పరిశోధనలతోనే సంపద సృష్టి జరుగుతుందన్నారు. శాస్త్ర సాంకేతిక ప్రదర్శనల ఏర్పాటుకు చొరవ చూపిన ఇస్రో, డీఏఈలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం అతిథులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోశాధికారి ప్రొఫెసర్ రఘునాథన్, కార్యదర్శి ప్రొఫెసర్ విజయమోహన్ పిళ్లై, సదస్సుల కన్వీనర్ రంజిత్ థాపా పాల్గొన్నారు.

అబ్బుర పరుస్తున్న ఇస్రో, డీఏఈ వైజ్ఞానిక ప్రదర్శనలు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఇస్రో, కేంద్ర అణు ఇంధనశాఖలు ఏర్పాటు చేసిన మెగా శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గురు, శుక్ర వారాల్లో సుమారు 8వేల మంది విద్యార్థులు ఎగ్జిబిషన్లను సందర్శించారు.

చర్చి నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల బోడ్డు రాయి సెంటర్ సమీపంలో నూతనంగా తలపెట్టిన చర్చి నిర్మాణానికి ప్రభుత్వ విప్, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ భావితరాలకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులతో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. చర్చి నిర్మాణానికి రూ.50 లక్షలు నిధులు కేటాయిస్తానని, దీనిలో భాగంగా మొదటి విడతగా రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏచూరి సునీతాసాయిశంకర్, మండల ఉపాధ్యక్షుడు చల్లా వెంకమ్మశ్రీనివాసరావు, నలబోతుల వెంకటేశ్వర్లు, నాళీ రామయ్య, షేక్ హూస్సేన్, సెక్రటరీ ఆర్ఎండీ హాఫీజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో ఉచిత బోరు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలంలోని అబ్బరాజు పాలెం గ్రామంలో శుక్రవారం వినాయకుడి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి వసతి కోసం బోర్ వేయించారు. ఈ సందర్భంగా కొండవీటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాప్రయోజనం కోసం మాగులూరి ఫౌండేషన్ సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మాగులూరి కృష్ణారావు, కిరణ్ కుంచనపల్లి, భాస్కర్‌రావు గట్టమనేని, గ్రామ పెద్దలు కొండవీటి చిన్న అప్పారావు, నంబూరి పుల్లారావు, జన్నవరపు గురవారెడ్డి, జన్నవరపు రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ధర్మవరం ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షల తీరును సర్పంచ్ గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి, గురజాల రెవిన్యూ డివిజన్ డీఎల్ డీఓ గబ్రూనాయక్ పరిశీలించారు. ధర్మవరం, శ్యామ రాజుపురం గ్రామాల గర్భవతులు, రోగులు పాల్గొనగా, వారికి దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు లావణ్య, 104 వైద్యులు సుజనా వైద్య పరీక్షలు నిర్వహించి, సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, 104, 108 సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్

విశాలాంధ్ర-నూజెండ్ల : అనారోగ్యం కారణంగా కాటూరి మెడికల్ కాలేజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజిరెడ్డికి వలంటీర్ పెన్షన్ అందజేసి ఆసరాగా నిలిచాడు. మండలంలోని పాత చెర్వుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన అంజిరెడ్డి గుంటూరు సమీపంలోని కాటూరు మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో వలంటీర్ అన్నెం రామ్ గోపాల్ శుక్రవారం హాస్పిటల్లో ఉన్న అంజిరెడ్డికి పెన్షన్ అందించాడు. వలంటీర్ చిత్తశుద్ధిని పలువురు అభినందించారు.

పత్తి రైతులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట మండల పరిధిలోని తాళ్ళచెరువు గ్రామానికి చెందిన 500 మంది రైతులు గంగా కావేరి స్వీట్స్ పత్తి విత్తనాలు కొనుగోలు చేయగా 100 రోజులు అయినప్పటికీ కాయపూత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పెదకూరపాడు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కంచేటి పెద్దబ్బాయి, నియోజకవర సీపీఐ కార్యదర్శి మునగోటీ శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు శుక్రవారం పత్తి చేలు పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలు తెలుసుకున్నారు. సీపీఐ నాయకులు యాదగిరి, కార్యవర్గ సభ్యులు పి.కోటేశ్వరరావు, యేనుగల మధుబాబు, రైతు నాయకులు ఇన్నా రెడ్డి, జోజి రెడ్డి, రాజారెడ్డి, కొండలు, ముసలయ్య, తుమ్మారెడ్డి పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగన్‌దే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఈపూరు : వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు-పేదలందరికీ వైఎస్సార్ జగనన్న ఇంటి పట్టాల ద్వారా పేద అక్క చెల్లెమ్మల సొంత ఇంటి కల నెరవేర్చడం సంతోషమని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని అంగలూరులో గురువారం ఎమ్మెల్యే ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు.

అవినీతికి తావు లేకుండా పాలన

వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా వైసీపీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. శుక్రవారం మండలంలోని అంగలూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బొల్లా మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నుంచి ఏదైనా లబ్ధి పొందాలంటే ప్రజలు రకరకాల సిఫార్సులు అవసరమయ్యేవన్నారు.

అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. వైఎస్ రాజ శేఖర్ రెడ్డి గొప్ప నాయకుడు, ప్రజా సేవకుడని రైతుల కోసం ఆయన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసు కువచ్చారని, జగన్‌మోహన్ రెడ్డి కూడా తండ్రి స్ఫూర్తి తోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ కార్యక్రమాలు చేసి చూపిస్తున్నారని, ఇటువంటి పరిపా లనాధక్షుడు మనకు అవసరమని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సానుభూతి సభ్యురాలు వెంకాయమ్మ మృతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : వేలూరు గ్రామానికి చెందిన సీపీఐ సానుభూతి సభ్యురాలు కొండ్రగుంట వెంకాయమ్మ శుక్రవారం మృతి చెందారు. ఆమె భర్త కుండ్రగుంట రామయ్య సీపీఐ సభ్యులు. ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, సర్పంచ్ బొంతా తిరుపతయ్య, వేలూరు గ్రామ పార్టీ కార్యదర్శి కందిమళ్ళ వెంకటేశ్వర్లు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఆమె కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పల్నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సీపీఐ చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బొంతా సుబ్బారావు, కరణం కోటేశ్వరరావు, సురభి రాజు, తంగిరాల జీవరత్నం, బొంతా శేషయ్య, బొంతా చైతన్య, ఎలికా భీమయ్య, బొంతా లక్ష్మయ్య, పూర్ణమ్మ, బొంతా భగత్ సింగ్ తదితరులున్నారు.

ఉచిత న్యాయ సలహాలపై అవగాహన

విశాలాంధ్ర-శావల్యాపురం : పాన్ ఇండియా అవైర్నెస్ అవుట్ రీచ్ పేరిట ప్రజల్లో ఉచిత న్యాయ సహాయం, న్యాయపరమైన హక్కులు, చట్టాలపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్యానల్ లాయర్లు భావన రామ్ మోహనరావు, వడ్లమాని అమర్ బాబు తెలిపారు. మండలంలోని వేల్పూరు, పోట్లూరు, ఇర్లపాడు, కొత్తలూరు, కనమర్లపూడి గ్రామాల్లోని ప్రజలకు చట్టాలపై, ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించి, కరపత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం వినుకొండ మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ తౌషీద్ హుస్సేన్ ఉత్తర్వుల మేరకు పాన్ ఇండియా అవైర్నెస్ కార్యక్రమాలను గ్రామాలలో నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైన వారికి న్యాయవాదులను ఏర్పాటు చేయడం, వారికి న్యాయపరమైన హక్కులు, సేవలు కల్పించడం జరుగుతుందన్నారు.

సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-మాచవరం : మండల కేంద్రమైన మాచవరంలోని సచివాలయం సిబ్బందితో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సచివాలయం సందర్శించి రికార్డులను పరిశీలించారు. పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డి.వెంగళరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి, సచివాలయం కార్యదర్శి గౌస్య బేగం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన పాలకమండలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-వినుకొండ : రెండు తెలుగు రాష్ట్రాలలోనే మొట్టమొదటి సారిగా వినుకొండ పట్టణ నగర శివారులో శరవేగంగా నిర్మాణం అయి పూజలు అందుకుంటున్న మహిమాన్విత శ్రీజ్యేష్ఠలక్ష్మి సమేత శ్రీ శనైశ్చరస్వామి దేవస్థానం నూతన 3వ పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం దేవస్థానం ఆవర ణలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా శ్రీజానపాటి పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కూరాకుల రాము, ఉపాధ్యక్షులుగా రేవిల్లా శ్రీనివాసరావు, శాసనల నాగేశ్వరరావు, కార్యదర్శిగా పేరూరి సాయి కుమార్, సహాయ కార్యదర్శులుగా భూదాటి సాయి కృష్ణ, నెమలిపురి బాలకృష్ణ, కోశాధికారిగా శింగంశెట్టి వెంకట నారాయణ, ఉప కోశాధికారులుగా పగడాల అశోక్ రెడ్డి, పెనుగొండ్ల కనకారావుతో పాటుగా మరో 18 మంది కార్యవర్గ సభ్యులుగా.. 36 మంది మహిళా సేవా సభ్యురాళ్లను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.

5 నుంచి కోచింగ్ క్యాంపు

విశాలాంధ్ర-వినుకొండ : గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాలికలు అండర్-16 సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంపు నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ తీసుకోవడం జరిగింది. 5 తేదీ నుంచి 10 తేదీ వరకు ఈ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 11వ తేదీ నుంచి 13 తేదీ వరకు ప్రకాశం జిల్లా గూడూరు మండలం చేవూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఈ జిల్లా జట్టు పాల్గొంటారు. నిర్మల మేనేజ్మెంట్ వారు సహకరించినందుకు గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ శంకర్ రావు అభినందించారు. ఈ క్యాంపు అనంతరం నిర్మల హైస్కూల్ హెచ్ఎం రాణి సిస్టర్, చిన్ని సిస్టర్, కరస్పాండెంట్ డెన్నిస్ సిస్టర్, సుప్రియ సిద్దార్థ సిస్టర్ అభినందించారు. ఈ క్యాంపు కోచ్‌గా జోన నాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రభుత్వ పాఠశాల్లో చేపడుతున్న 'నాడు-నేడు' పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల ప్రత్యేక అధికారి రవిబాబు తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో చేపడుతున్న పనులను శుక్రవారం పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓ షేక్ జిలాని భాష, సర్వశిక్షాభియాన్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, హెచ్ఎం అన్నపూర్ణమ్మ ఇంజనీర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

అందుబాటులోకి పూలు, పండ్ల మొక్కలు

విశాలాంధ్ర-నూజెండ్ల : నేటి ఆధునిక వ్యవస్థలో సంపాదన, బతుకుతెరువు కోసం పరుగులు పెడుతున్న తరుణంలో మనిషి జీవన విధానంలో అనేక అవస్థలకు గురికావాల్సి వస్తుంది. అనారోగ్యం పాలు కావడంతో పాటు అర్థయుషతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ప్రకృతికి వ్యతిరేకమైన ఆహార పదార్థాలను వనరులను వినియోగించడం ద్వారా జరుగుతున్న నష్టమేంటో ఇప్పుడిప్పుడే తెలిసి వస్తుంది. అందులో భాగంగానే పిజ్జాలు, బర్గర్లు వాటి స్థానంలో తిరిగి ప్రకృతి ఫలాలు వినియోగించడం ఏసీలు వంటి కృత్రిమ వాయువుల స్థానంలో చల్లని ప్రకృతి పవనాలను ఆస్వాదించడం కోసం మనిషి తిరిగి ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ దశలో మొక్కలు, పూలు, పండ్లతోటలు వంటివి కొనుగోలు అవసరం రావడంతో వాటిని మరింత చేరువ చేసుకునేందుకు ఇళ్లల్లోనూ పెంచుకునేందుకు ఆధునిక మానవుడు ఆసక్తి కనుమరుస్తున్నాడు అటువంటి ఆలోచన పనుల కోసం పూలు, పండ్ల మొక్కలతో పాటు అన్ని రకాల మొక్కలను వినియోగ దారులకు అందుబాటులో తెచ్చేందుకు వినుకొండ పట్టణంలో శ్రీ సత్య శివ మణికంఠ నర్సరీ పేరుతో వ్యాపార నిర్వహణ జరుగుతుంది. తూమాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో మార్కాపురం రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ నర్సరీలో రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన వివిధ రకాల పూల మొక్కలు పండ్ల మొక్కలు అందరికీ అందుబాటు ధరలో అందిస్తున్నారు. ఇంటి లోపలి భాగంలో ఏర్పాటు చేసుకునే కుండీలలో పెంచుకునే పూల మొక్కలతో పాటు ఔషధ గుణ మొక్కలు, వెదురు జాతి కలపకు సంబంధించిన మొక్కలు శ్రీ గంధం, ఎర్రచందనం, నిమ్మ, దానిమ్మ, జామ సపోటా, సీతాఫలం, మామిడి, కోడూరు బత్తాయి, అరటి, కమల, నారింజ వంటి అన్ని రకాల పండ్ల మొక్కలు అందుబాటులో ఉంచి సరసమైన ధరలకు అందిస్తున్నట్లు ఆంజనేయులు తెలిపారు. నర్సరీలో మొక్కలు కావలసినవారు 9440368006, 9000020040 నెంబర్లను సంప్రదించాలన్నారు.

జిల్లా సీపీఐ నాయకులకు అభినందన

విశాలాంధ్ర-నరసరావుపేట : గత నెలలో విజయవాడలో జరిగిన సీపీఐ 24వ జాతీయ మహాసభల విజయవంతనికి కృషి చేసిన పల్నాడు జిల్లా సీపీఐ నాయకులను ఆ పార్టీ జాతీయ రాష్ట్ర నాయకులు కె.రామకృష్ణ, చాడ వెంకటరెడ్డి, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం విజయవాడలో జరిగిన సీపీఐ జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం ముగింపు సమావేశంలో పల్నాడు జిల్లా సమితి నాయకులను అభినందించి జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబులకు జ్ఞాపికలను అందజేశారు.

పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిత్యం సేవలందించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలిగిన అధికారులు అండగా ఉంటారని పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) బిందు మాధవ్ అన్నారు. జిల్లా పరిధిలో అనారోగ్యంతో మృతి చెందిన హెచ్‌సీకే వెంకటేశ్వరరావు, ఏఆర్ హెచ్‌సీ రామావత్ రమణ నాయక్ కుటుంబ సభ్యులకు శుక్రవారం చేయూత పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రమణారెడ్డి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు పాల్గొన్నారు.

రైతులకు 'చింతలపూడి' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గురజాల: గత నెలలో వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్ట్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు చేపట్టిన హలో నేస్తం- సమస్య మీది పరిష్కారం మనది కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మండలంలోని పల్లెగుంత గ్రామంలో పర్యటించి వర్షాల కారణంగా జరిగిన పంట నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకొని తక్షణ సాయం కింద ప్రతీ రైతుకు రూ.6వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చింతలపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు భరోసాగా తమ సహాయం ఉపయోగపడుతుందన్నారు. రైతుల కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని కొంతమంది రాజకీయం చేయాలని చూస్తున్నారని, ప్రస్తుతానికి తాను ఏ రాజకీయ పార్టీలో లేనని తమ ట్రస్ట్ ద్వారానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలిపారు. చింతలపూడి విజయబాబు, కటికం అంకారావు, గమిడి సురేష్, వంకాయలపాటి మల్లయ్య, గ్రామపెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రిటైర్డ్ హెచ్ఎం జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం కార్యాలయ ఆవరణలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ హెచ్ఎం అవ్వారు కోటేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాల్ని భువనగిరి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ కృష్ణమూర్తి, నాగేంద్రుడు, వైవి సుబ్బయ్య శర్మ, ఎంవి శర్మ, రాఘవయ్య, నాగేశ్వరరావు, శేషయ్య, సుబ్బారావు, దీక్షితులు, శంకరరావు, మస్తాన్, బిపిఎస్ సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంగా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-దుర్గి : వైఎస్సార్ క్రాంతి పథకం మండల ప్రాజెక్టు డెరెక్టర్‌గా అక్కినపల్లి లక్ష్మీనారాయణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన జయరావ్ బదిలీపై పిడుగురాళ్ల వెళ్లారు. దీంతో మాచర్లలో సీసీగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ ఇన్‌చార్జ్ ఏపీఎంగా దుర్గికి వచ్చారు.

నేడు వెంకయ్యనాయుడు వేటపాలెం రాక

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఈ నెల 5న బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేది ఉదయం7.30 గంట లకు పినాకిని ఎక్స్‌ప్రెస్‌లో చీరాలకు చేరుకుని ఉదయం7.45 గంటలకు చీరాల ఐ.ఎల్.టి.డి అతిథి గృహానికి చేరుకుంటారన్నారు. 8.15 గంటలకు చీరాల కొత్తపేటలోని రావి జయలక్ష్మి సుబ్బా రాయుడు కళ్యాణ మండపానికి వస్తారన్నారు. 9.15 గంటలకు రావి జయలక్ష్మి సుబ్బారాయుడు కళ్యాణ మండపం నుంచి బయలుదేరి 9.30 గంటలకు బండ్ల బాపయ్య విద్యా సమితులు వేటపాలెంకు చేరుకుని 10 గంటల నుండి 11.15 గంటల వరకు బండ్ల బాపయ్య సమితులు శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొని 11.15 గంటలకు వేటపాలెం నుండి రోడ్డు మార్గం ద్వారా ఒంగోలు వెళతారని కలెక్టర్ తెలిపారు.

బాలుడి వైద్యానికి స్నేహితులు చేయూత

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని గణపవరం పంచాయతీ చిన్నపులుగువారిపాలెం గ్రామానికి చెందిన మరుప్రోలు గోపిరెడ్డి నాగమణిలకు చెందిన 3 ఏళ్ల కుమారుడు విశాల్ రెడ్డి గత కొంతకాలంగా మెదడువాపు జబ్బుతో బాధపడుతున్నారు. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు వచ్చి విశాల్ రెడ్డి ఆరోగ్యం మెరుగుపడే విధంగా సాయం చేయాలని అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి కోరారు. ఉపాధ్యక్షులు మద్దిపోయిన గోపి, రెడ్డి సుబ్బారావు, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు నర్రా గోపి, చల్లా శ్రీకాంత్, కోటికలపూడి జయరాం, కొండముది సందీప్ తదితరులు ఉన్నారు.

పురుగు మందుల వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : రైతులు ఎరువులు పురుగు మందుల వాడకం తగ్గించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి తెలిపారు. మండలంలోని సమ్మెటవారిపాలెం గ్రామంలో శుక్రవారం పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ విచక్షణరహితంగా నత్రజని ఎరువులు వాడటం వలన పంటకు పురుగులు, తెగుళ్లు అధికంగా సోకే అవకాశం ఉంటుదన్నారు. పోటాష్ ఎరువును చిరుపొట్టు సమయంలో వాడితే వరి గింజల నాణ్యత పెరగడంతో పాటు అధిక దిగుబడి పొందటానికి అవకాశం ఉంటుందన్నారు. మండల వ్యవసాయాధికారి సుమంత్ కుమార్, సహాయకురాలు షబీనా, రైతులు పాల్గొన్నారు.

క్షణికావేశంతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల కుటుంబ వ్యవస్థలో సమస్యలు తలెత్తి జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, సమస్యలను రాజీ పరచి కుటుంబ సంబంధాలు మెరుగుపరిచేందుకే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవ రణలో శుక్రవారం ఉదయం ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విలువైన జీవితం కలహాల వల్ల దుర్భర స్థితికి చేరుకుంటుందని ఇరువురు పంతాలు విడనాడి ప్రశాంత వాతావ రణంలో మెలగాలన్నారు. ఆవేశంలో తీసుకునే నిర్ణ యాలు సరైనవి కాదని తెలియచెప్పేందుకే ఫ్యామిలీ కౌన్సిల్ సెంటర్ పనిచేస్తుందన్నారు. నిష్ణాతులైన ఇద్దరు న్యాయ సలహాదారులు, చట్టాలపై అవగాహన కలిగిన మాజీ పోలీస్ అధికారి, ఆరోగ్య సమస్యలతో తలెత్తే వివాదాలను నివృత్తి చేసేందుకు అనుభవం కలిగిన వైద్యాధి కారి స్టేషన్లో విధులు నిర్వహించే పోలీస్ అధికారి ఫ్యామి లీ కౌన్సిల్ సెంటర్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. వారంలో రెండు రోజులు పాటు ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో కుటుంబ తగాదాలకు సంబంధించి ఫిర్యాదు చేసుకున్న ఇరుపక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించనున్నారని చెప్పారు. ఫ్యామిలీ సెంటర్ వల్ల సమస్యలను రాజీపరచి కుటుంబ సంబం ధాలు మెరుగుపరచవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్, డీసీఆర్బీ డి.ఎస్.పి, జి.లక్ష్మయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏ.శ్రీనివాస్, చీరాల రెండవ పట్టణ సీఐ జి.సోమశేఖర్, కౌన్సిలింగ్ సెంటర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుభాషిని, అడ్వకేట్ దేవ కరుణ కుమారి, నల్లూరి బ్రహ్మం, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేని ఇసుక తవ్వకాలు నేరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : అనుమత లేని ఇసుక తవ్వకాలు చట్టరీత్యా నేరమని తహశీల్దార్ ఎం.శిరీష అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని దిండి గ్రామా పరిసర ప్రాంతాలను ఆమె సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, ఇసుక రవాణా చేయరాదని చెప్పారు.ఎవరైనా ప్రభుత్వ నియమ నిబంధనలు అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఇసుక రవాణా చేసిన వాహనాలను సీజ్ చేసి కేసులు బుక్ చేస్తామని చెప్పారు.ఇక నుంచి మండలంలో నిత్యం వీఆర్వో, వీఆర్ఏ, ఆర్ఐ, పోలీస్, మండల స్థాయి అధికారులు పరివేక్షణ ఉంటుందని అన్నారు.ఇసుక తవ్వకానికి మైనింగ్ అధికారులు అనుమతులు తప్పనిసరి అని తెలియజేశారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఇన్చార్జీ ఎంపిడిఓ పద్మజ పేర్కొన్నారు.మండల పరిధిలోని చందోలు గ్రామ సచివాలయంను శుక్రవారం ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టి, రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, నిర్ణయిత వేళలో విధులకు హాజరై, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు.సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ ఆదేశాలను, నియమాలను అంతా తప్పకుండా అనుసరించాలని, సేవల్లో పారదర్శకత పాటించాలని సిబ్బందికి సూచించారు.సమయ పాలన పాటించి విధులు నిర్వహించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎంపిడిఓ హెచ్చరించారు.

అవ్వా పింఛన్ అందుతుందా

విశాలాంధ్ర - కర్లపాలెం : అవ్వా అంతా కుసలమేనా ఫించన్ ప్రతి నెల అందుతుందా అంటూ ఎమ్మెల్యే కోన రఘుపతి వృద్ధురాలితో ఆప్యాయంగా ముచ్చటించారు. మండలం లోని దుండివారిపాలెం పంచాయతీ బిడారుదిబ్బ గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మూడేళ్ల వైసీపీ పాలనలో అందించిన సంక్షేమ పథకాల ప్రతులను అందించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ వైసీపీ ప్రభు త్వాన్ని ఆదరించి మరింతగా లబ్ధి పొందాలని కోరారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన 1) భూరగ సుబ్బారావు తండ్రి భిక్షాలు ఆర్/ఓ. రేపల్లి, గుంటూరు జిల్లా, 2) గుంటి వెంకటసుబ్బారావు తండ్రి సీతారాములు ఆర్/ఓ. విద్యాధరపురం, విజయవాడ వారి సంజాయిషీ పొంది ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా.

నా క్లయింట్లు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ ఆస్తిని పై తెలిపిన 1,2 వార్లు కర్నూలు జిల్లా, రేవనురు గ్రామం కాపురస్తులయిన చిన్న నరసింహారెడ్డి కుమారుడు రామిరెడ్డి మాధవరెడ్డి గారి వద్ద నుండి ది.29-05-2021న విక్రయ ఖరారు అగ్రిమెంటు చేసుకుని ఉన్నారు. కావున ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి పై తదుపరి జరగబోవు అన్యాక్రాంతములు గాని, కోర్టు కేసులుగాని, అటాచ్‌మెంట్లు గాని, తనఖాలు గాని నా క్లయింట్లను బైండు చేయజాలవు.

షెడ్యూల్ ఆస్తి : గుంటూరు జిల్లా మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్ వారి యిలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ రీసర్వేనెం : 393/2రు, ప్లాటు నెం : 1 టూ9 ర్లు దాఖలా మొత్తం చ॥గ॥2904 లు స్థిరాస్తి ఖాళీ నివేశనా స్థలమునకు హద్దులు : తూర్పు : చిరందాసు ఏసుబాబు గారి ఆస్తి దక్షిణం : బొమ్ము ఉమమహేశ్వరరెడ్డి గారి ఆస్తి పడమర : ఎన్.హెచ్.5 మార్జిన్ భూమి ఉత్తరం : సర్కారు వారి రోడ్డు

యీ నాలుగు హద్దుల మధ్యగల చ॥గ॥ 2904లు లేక చ॥మీ॥ 2428.12ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము.

కె.వి.నవీన్ కుమార్, అడ్వకేట్
గవర్నర్‌పేట, విజయవాడ.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, మేడికొండూరు(మం & గ్రా)కాపురస్తులు పెండ్యాల రాజశేఖర్ గారి కుమారుడు పెండ్యాల శ్రీ బాల హరిష్ గారి నుండి వివరణపొంది యావన్మందికి తెలియజేయు నది ఏమనగా, మా క్లయింటు ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలు ఆస్తిని 1)విశాఖపట్టణం, పెదరుషికొండ కాపురస్తులు సూరపనేని రాఘవేంద్రరావుగారి భార్య సూరపనేని సరళ, 2) విశాఖపట్టణం, అక్కయపాలెం కాపురస్తులు చదలవాడ కాంతయ్య గారి కుమార్తె జ్యోతిర్మయి, 3)విశాఖపట్టణం, పెద [illegible]

ఆత్మకూరి ప్రదీప్ కుమార్, న్యాయవాది
[illegible] గుంటూరు - 522004

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన ICICI HOME FINANCE COMPANY LTD., గుంటూరువారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదిఏమనగా. నాక్లయింటు వద్దకు పల్నాడుజిల్లా, నరసరావుపేట టౌన్, ప్రకాష్‌నగర్, విద్యావిహార్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.507 కాపురస్తురాలు శ్రీమతి రాఘువరపు వెంకటరత్నం, భర్త.శ్రీనివాసరావుగారు ది.19-05-2022న విక్రయ అగ్రిమెంటు ద్వారా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని దమ్మువాలం ఆంజనేయులు, తండ్రి లేటు రామయ్య గారి తరఫున జి.పి.ఏ. హోల్డర్ దమ్మువాలం ఆంజనేయులు, తండ్రి లేటు రమణయ్య గారి వద్ద నుండి కొనుగోలుచేయుటకు ఖరారుపడి సదరు ఆస్తిని కొనుగోలు నిమిత్తం ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించి యున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ రిజిష్టరు కన్‌స్ట్రక్షన్ అగ్రిమెంట్ నెం.16126/2008 ది.03-12-2008న యస్.ఆర్.ఓ. నరసరావుపేట ద్వారా దమ్మువాలం ఆంజనేయులు వారు మెస్సర్స్. విజన్ డెవలపర్స్, నరసరావుపేట, రిప్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్ పొట్టి గురుప్రసాద్ గారు కలసి వ్రాసుకున్న పై ఒరిజినల్ దస్తావేజు పోయినదని దొరకలేదని సదరు విషయమై అమర్తలూరు పోలీసు వారికి ఫిర్యాదు చేసి సదరు పోలీసు వారి వద్ద నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ నెం.MLD012 200243293 ది.27-10-2022న పొందియున్నారని, సదరు ఆంజనేయులు, తండ్రి. లేటు రామయ్య (ఒరిజినల్ ఓనర్) గారు దమ్మువాలం ఆంజనేయులు,తండ్రి లేటు రమణయ్యగారిని దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్ముటకు జి.పి.ఏగా నియమించుకొని నరసరావుపేట రిజిష్ట్రారు ఆఫీసులో జి.పి.ఏ.ని వ్యాలిడేట్ చేసినారు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకుగానీ, నాక్లయింటుకు గానీ తెచ్చి ఇవ్వగలరు. అట్టి ఆస్తికి ఋణము కొరకు నాక్లయింటును సంప్రదించి యున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపైగానీ, పోయిన దస్తావేజుపై గానీ, మంజూరు చేయు ఋణముపైగానీ ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లెయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లెయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు-ఏ:నరసరావుపేట రి.డి॥, నరసరావుపేట సబ్.డి॥, నరసరావుపేట మున్సిపాలిటీ, ప్రకాష్‌నగర్ ఏరియా, పాత సి.టి.ఓ. బజారు, సప్తపది కళ్యాణమండపం బజార్, పాత వార్డు నెం.4, [illegible]

కోటంరాజు హరి శంకరప్రసాదు, అడ్వకేట్
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell : 9490343123

బాలికల ఉన్నత పాఠశాలకు మహర్దశ..

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకి మహర్దశ పట్టనుంది. కొన్ని రోజుల క్రితం పట్టణంలో శివయ్య స్థూపం సెంటర్‌లో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో 1350 మంది విద్యార్థులు చిన్న చిన్న గదులలో చదువు కోవడం చూసిన స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చలించిపోయి, వెంటనే పల్నాడు జిల్లా కలెక్టర్ వినుకొండ పర్యవేక్షణకు వచ్చిన సమయంలో పాఠశాలలో ఉన్న పరిస్థితిని వివరించి కలెక్టర్‌ని వెంటపెట్టుకొని మళ్ళీ స్కూల్‌ని పరిశీలించడం జరిగినది. ఈ పరిశీలన అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ మంచి మనసుతో వెంటనే ఈ స్కూల్‌కి అదనపు తరగతి గధులను నిర్మించడానికి ఎస్ఎస్‌పీ కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలం సుమారు 2 ఎకరాలు కేటాయించి అదనపు గదుల నిర్మాణానికై రూ.2.80 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది. గౌరవ కలెక్టర్ ఈ విధంగా వెంటనే స్పందించడం పట్ల శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆనందం వ్యక్తం చేసారు. ఈ స్కూల్ భవనానికి కొన్ని రోజుల క్రితం మన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగిందని, శుక్రవారం ఆ భవన పనులు కార్యరూపం దాల్చడం జరిగిందని అన్నారు. అభివృద్ధి అంటే ఇది అని వినుకొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షంలో ఉన్న వారు ఇంకా ఏదైనా సలహాలు సూచనలు చేయవలసింది పోయి అన్ని పనులకి అడ్డుకుంటున్నారని ఇలాంటి దుర్మార్గపు ప్రతిపక్షం ఉండటం మన దురదృష్టమని అన్నారు. ప్రతి అభివృద్ధి పనికి కోర్టులకి వెళ్ళి అడ్డగించడం తప్ప మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులుకి మరొక పని లేకుండా పోయిందని అన్నారు. మీరు ఎన్ని విధాలా అడ్డగించిన అభివృద్ధిని ఆపలేరని అన్నారు. ఈ పాఠశాల భవనం పటిష్ఠమైన నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

బీసీలకు అండగా వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-మాచర్ల : ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా ఎంపికైన కొరదల జ్యోతి శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వారికి సున్నా వడ్డీ పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బీసీలకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కొరదల జ్యోతి మహిళా అధ్యక్షురాలుగా బాధ్యత చేపట్టటం అభినందనీయమని నియోజకవర్గ పరిధిలోని మహిళల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి బీసీ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని పూలమాలలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఓర్సు బాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సత్రశాలను సందర్శించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-రెంటచింతల : గురజాల ఆర్డీఓ అద్దయ్య శుక్రవారం పల్నాట పురాతన పుణ్యక్షేత్రమైన సత్రశాలను సందర్శించారు. కార్తిక ఏకాదశి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో మల్లయ్య-భ్రమరాంబ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు చేయించారు. మూడేళ్లుగా కార్తికమాసం నెల రోజులు దాతల ప్రోత్సాహంతో సత్రశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు నిర్వహణ కమిటీ నేతలు పిచ్చయ్య, వెన్నా వెంకటేశ్వరరెడ్డిలను అభినందించారు. వీరి వెంట స్థానిక తహశీల్దార్ పుల్లారావు, జెన్‌కో అధికారులు పైడిరాజు దంపతులు, శారదాదేవి కుటుంబసభ్యులు పలువురు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

వక్తృత్వ పోటీలు వేదిక భయాన్ని పోగొడతాయి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : వక్తృత్వ పోటీలు వేదిక భయాన్ని పోగొడతాయని జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు, న్యాయవాది ఎం.ఏడుకొండలు అన్నారు. శుక్రవారం సత్తెనపల్లి పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వక్తృత్వం అంటే ఏమిటి, వక్తృత్వ నైపుణ్యానికి సూచనలు, పోటీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆయా అంశాలపై మాట్లాడటం వల్ల పిల్లలు మంచి ఉపన్యాసకులుగా తయారవుతారన్నారు. మనకున్న భయాలు, అపోహలు తొలగిపోతాయని భవిష్యత్తులో మంచి వక్తగా మారటానికి మెట్లుగా ఈ వ్యక్తిత్వ పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పీవీ కోటేశ్వరరావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల అంగన్‌వాడీ కేంద్రం-4ను ఎంపీపీ ఏచూరి సునీతాసాయిశంకర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో తయారు చేసిన ఆహార పదార్థాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు స్వయంగా ఆయన వడ్డించారు. కేంద్రం నిర్వహణ తీరు సంతృప్తికరంగా ఉందన్నారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు చల్లా వెంకమ్మశ్రీనివాసరావు, వార్డు మెంబర్ నలబోతుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ధనలక్ష్మి అలంకరణలో తిరుపతమ్మ తల్లి

విశాలాంధ్ర-శావల్యాపురం : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని ఘంటావారిపాలెం దగ్గర అద్దంకి బ్రాంచి కెనాల్ సమీపంలోని శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారు ధనలక్ష్మి దేవిగా శుక్రవారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రూ.10, రూ.20, రూ.50 కరెన్సీ నోట్లతో దండలు, తోరణాలతో ధనలక్ష్మి అమ్మవారిగా అలంకరించి లక్ష్మీపూజ నిర్వహించినట్లు ధర్మకర్త గోనుగుంట్ల వెంకట్రావు తెలిపారు. పూజారి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, అభిషేకం, కలశపూజ, సామూహిక కుంకుమార్చన, మహా మంగళ హారతి నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఇంటి వ్యర్థాలతో మొక్కల ఎరువు

విశాలాంధ్ర-చిలకలూరిపేట రూరల్ : పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు తెలిపారు. పట్టణంలోని పండరీపురంలో ఇళ్ల నుంచి వెలువడే తడి చెత్త ద్వారా కంపోస్టు తయారు చేసి పూలమొక్కలు, కూరగాయలు సాగు చేస్తున్న పలు ఇళ్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నుంచి వెలువడే తడిచెత్త ద్వారా ఎరువును తయారు చేసుకోవటం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ ఎరువుతో సాగు చేసే కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వివరించారు. అవకాశం ఉన్న ప్రతిఒక్కరూ తడి చెత్తను ఉపయోగించి సహజసిద్ధ ఆర్గానిక్ ఎరువును తయారు చేసుకొనేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు షేక్ ఇస్మాయిల్, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఐడీబీఐ బ్యాంక్ డిపాజిట్‌లలో మరో వేరియంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐడీబీఐ 700 రోజుల అమృత్ మహోత్సవ్ డిపాజిట్‌పై 7.50 శాతం వడ్డీరేటు అందిస్తోన్న విషయం తెలిసిందే. ఈ బ్యాంక్ తమ అమృత్ మహోత్సవ్ డిపాజిట్‌లలో కొత్తగా మరో వేరియంట్‌ను పరిచయం చేసింది. కేవలం 700 రోజులకు గరిష్ఠంగా 7.50 శాతం వడ్డీరేటు అందిస్తారు. దీనితో పాటుగా 555 రోజుల అమృత్ మహోత్సవ్ డిపాజిట్లపై వడ్డీరేటును 6.50 శాతం నుంచి 7.00 శాతానికి పెంచారు.

వేముల రోహిత్ మాతృమూర్తిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వేదింపుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డ వేముల రోహిత్ మాతృమూర్తి వేముల రాధికను శుక్రవారం ఏపీసీసీ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, ఎస్సీ సెల్ ఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్, పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్‌లు గుంటూరు ప్రగతినగర్‌లో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆమెను ఆహ్వానించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆమె దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని, దేశాన్ని ముందుకు నడిపించ గలిగిన సత్తా ఒక్క రాహుల్ గాంధీకే ఉందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ జనరల్ సెక్రటరీ పరస రాజీవ్ రతన్, సెక్రటరీ నూతలపాటి రవికాంత్, మద్దిరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి, అంబటి రత్తయ్య, బొట్ల బ్రమ్మయ్య, సయ్యద్ సుభాని, గోల్డ్ జాని, దిలీప్, బిజినేపల్లి రాము, షేక్ రేహ్మతుల్లా, షేక్ ఇస్మాయిల్, కుమార్, షేక్ రెహ్మాన్, మల్లెల మోషే, ఆళ్ళ దాస్, మైలవరపు చిన్నా, పరిశుద్ధ రావు, శివాజీ, కిషోర్, ఎం.శ్రీనివాస్, బాబు రావు, తవిడిశెట్టి మోహన్ రావు, హనుమంత రావు, అంకమ్మ చౌదరి, అడుసుమల్లి శ్రీనివాస్, సుద్దపల్లి వసంత రావు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ముందుండి సేవ చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : ఆపద మిత్రలు ఆపదలప్పుడు ఆపదలకు ముందుండి సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా అధికారులతో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఆపదమిత్ర ఎన్నిక, శిక్షణకు సంబంధించి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆపద మిత్రలకు ప్రథమ చికిత్స, సీపీఆర్ చేయడం, కమ్యూనికేషన్ వ్యవస్థ అందుబాటులో ఉంచుకోవడం అవసరమన్నారు. జిల్లాలో ఆపద మిత్రలను పటిష్ట పరిచవలసిన అవసరం ఉందన్నారు. ఆపద మిత్రలకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖ తదితర శాఖ అధికారులతో శిక్షణ తరగతులు నిర్వహించి వారికి అవగాహన పెంపొందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 19 నుంచి 12 రోజులపాటు కోటప్పకొండ వద్ద ఉన్న డీఆర్‌డీఏ ప్రాంగణంలో శిక్షణ తరగతులు క్రమ పద్ధతిలో పటిష్టంగా నిర్వహించాలన్నారు. జిల్లా అధికారులు ఆపదమిత్రల డేటాను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన వారిని, సేవా దృక్పథం ఉండే వారిని ఆపద మిత్రలుగా ఎన్నిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో బాలికల ప్రతిభ

విశాలాంధ్ర-కారంపూడి: మాచర్ల నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల(బాలికలు)కు చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరచి పటకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వై శివరామకృష్ణ శుక్రవారం తెలిపారు. పాఠశాల ఆవరణలో జరిగిన క్రీడాకారిణిల అభినందన సభలో ఆయన మాట్లాడుతు జడ్పీటిహెచ్ (బాలుర) పాఠశాల మాచర్ల నందు జరిగిన అండర్ 14, 17 విభాగాలలోని కబడ్డీ పోటీలలో హర్షిణి, దుర్గ, అంజలి, శివలక్ష్మి, సింధు, విమల ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా జట్టుకు ఎంపికైనారన్నారు. సెయింట్‌ఆన్స్ పాఠశాల మాచర్ల నందు జరిగిన అండర్ 17 విభాగంలోని 400 మీ. పరుగుపందెంలో ఆర్ ప్రమీలాబాయి ప్రథమస్థానం, జె హర్షిణిబాయి ద్వితీయస్థానం, అండర్ 14 విభాగం 200 మీ. పరుగుపందెంలో గంగోత్రిబాయి ద్వితీయస్థానం, హర్షిణిబాయి తృతీయస్థానం సాధించారన్నారు. అండర్ 17 విభాగంలోని లాంగ్‌జంప్ లో ఆర్ ప్రమీలాబాయి ప్రథమస్థానం, అండర్ 17 విభాగంలోని షాట్‌పుట్‌లో ఎం శివలక్ష్మీబాయి ద్వితీయస్థానం, అండర్ 14 విభాగంలోని షాట్‌పుట్‌లో బి అంకితబాయి ప్రథమస్థానం, జె హర్షిణిబాయి తృతీయస్థానం సాధించారన్నారు. క్రీడాకారిణిలను వైస్‌ప్రిన్సిపాల్ ఆర్ శివపార్వతి, వ్యాయామఉపాధ్యాయురాలు బి ప్రమీల, ఉపాధ్యాయులు అభినందించారు.

మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా శిరీష

విశాలాంధ్ర-వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వత్సవాయి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఏపీఎం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గంగిపోగు శిరీష శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతాయుతంగా సమాఖ్య అధ్యక్షురాలిని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు పూర్తిస్థాయిలో స్వయం సహాయక శక్తిగా డ్వాక్రా మహిళలను ప్రోత్సహిస్తామని ప్రభుత్వ సంక్షేమ ఫలాలను మరియు అవకతవకలన్నిటిని సరిచేసి సన్మార్గంలో పెడతానని ప్రతి అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి మహిళా అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పాటుపడతానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది మరియు వైకాపా ప్రముఖ నాయకులు గాదెల రామారావు మరియు గుత్తా శంకర్రావు జిల్లా నాయకులు మాదాల వీరయ్య చౌదరి జడ్పిటిసి దేవమణి శ్రీనివాస్ వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి యువ సర్పంచ్ కొట్టే నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లక్కీడ్రా విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-తిరువూరు: సకుటుంబ సమేతంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షిత మని తిరువూరు డిపో మేనేజర్ ఏ వేణు అన్నారు. శుక్రవారం స్థానిక డిపో ప్రాంగణంలో తిరువూరు డిపోలో శుక్రవారం తిరువూరు-మధిర రూట్ సర్వీసుల్లో ప్రయాణించిన బస్సు ప్రయాణికుల టికెట్స్ ని డ్రా తీశారు. తిరువూరు -మధిర, తిరువూరు టు విజయవాడ రూట్ లో లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలు కే వినయ్ కుమార్, బి రామారావు లకు డీ ఎం వేణు, కంట్రోలర్ సోమ శేఖర్ లు బహుమతులు అందజేశారు. ప్రయాణికుల భద్రతకు ఆర్టీసీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

ఈ-క్రాప్ నమోదుతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-తిరువూరు: పంటల సాగు వివరాలను ఈ-క్రాప్ నమోదు చేయించు కోవడం వల్ల అనేక ప్రయోజ నాలు ఉన్నాయని జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం విజయ భారతి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన ఇ-పంట నమోదు ముసాయిదా జాబితా సామాజిక తనిఖీ గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేయించుకున్న రైతుల ముసాయిదా జాబితాలను అన్ని రైతు భరోసా కేంద్రాలలోని నోటీసు బోర్డులలో వ్యవసాయాధికారులు ప్రదర్శించారని, రైతులు జాబితాలను పరిశీలించి, మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే రాత పూర్వకంగా అభ్యంతరాలను తెలియజేయాలన్నారు. సవరణల అనంతరం ఖరారు చేసిన జాబితాల ప్రామాణికంగానే ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. బ్యాంకుల నుంచి సున్నా వడ్డీ పంట ఋణాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగిన నష్టాలకు నష్టపరిహారమే కాకుండా ఉచిత పంటల బీమా ద్వారా ఇన్సూరెన్స్ నగదు కూడా పొందవచ్చునని జేడీఏ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఏడీఏ డాక్టర్ జీ కెనడి, తిరువూరు, మండల వ్యవసాయాధికారిణి పద్మ, ఆయా మండల ఏవోలు డీ శ్రీనివాస రావు, కే వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, లక్ష్మీపురం సొసైటీ డైరెక్టర్ రమణా రెడ్డి, వీహెచ్ఏ శాంతి, రైతులు పాల్గొన్నారు.

వీఎంసీలో ఫ్రైడే ఓపెన్ ఫోరం

విశాలాంధ్ర- విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ జోనల్ కార్యాలయాల్లో పట్టణ ప్రణాళిక సిబ్బంది శుక్రవారం ఫ్రై డే ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ ఓపెన్ ఫోరంలో సుమారు 12 మంది భవన నిర్మాణ దారులు పాల్గొని తమ సమస్యలను తెలిపారు. పలు అనుమానములను నివృత్తి చేసుకున్నారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన మేళాలో ఎల్ఆర్ఎస్‌లు, భవన నిర్మాణాలకు సంబంధించిన పలు అంశాలపై దరఖాస్తులను అందజేశారు. దరఖాస్తులపైన, భవన నిర్మాణ అనుమతులపై భవన నిర్మాణాలు, బిల్డర్లకు ఉన్న పలు సందేహాలను సంబంధిత అధికారులు నివృత్తి చేసుకున్నారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లో జరిగిన పై ఓపెన్ ఫోరం మేళాలో దాఖలు చేసిన 2 దరఖాస్తులను తక్షణమే పరిష్కరించటం జరుగుతుందని, ప్రతి శుక్రవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు మూడు సర్కిల్ కార్యాలయాల్లో ఓపెన్ ఫోరం నిర్వహించటం జరుగుతుందని అధికారులు తెలిపారు. నగరంలోని5 3 సర్కిల్ కార్యాలయాలకు చెందిన పట్టణ ప్రణాళిక విభాగంలోని టీపీబీఓ, టీపీఎస్, టీపీఓలు, అసిస్టెంట్ సిటి ప్లానర్లు, డిప్యూటీ సిటీ ప్లానర్ల ద్వారా ఫ్రై డే ఓపెన్ ఫోరం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

పరవశింపజేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : బి.వి.ఆర్ ఆర్కెస్ట్రా,ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం హాలులో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతల హృదయాలను పరవశింప చేసింది. బి వి ఆర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బి వి రామమోహనరావు నేతృ త్వంలో జిలాని ఖాన్ పర్యవేక్షించారు. వ్యాఖ్యాతగా డేవిడ్ రాజు వ్యవహరించారు. లక్ష్మీ తులసి, వి కామేశ్వరి,రత్నకుమారి, రూపాసత్యశ్రీ,శ్యాంప్రసాద్,సయ్యద్ అలీ, శివశర్మ, రామకృష్ణ, వేణుగోపాల్‌లు గాయనీ గాయకులుగా ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్ బాబు, కృష్ణ, చిరంజీవి నటించిన చిత్రాలలోని పాటలను జన రంజకంగా పాడి శ్రోతల కరతాళ ధ్వనులందుకున్నారు. అతిథులుగా గోళ్ళ నారాయణరావు, బివి వీరభద్రరావు, జ్ఞాన కిషోర్,చింతకాయల చిట్టిబాబు,ఆదిరాల జయప్రభ, కారుమంచి రాజు తదితరులు కళాకారుల గాన మాధుర్యాన్ని అభినందిస్తూ ప్రసంగించారు.

వాతావరణంలో మార్పులతో అన్నదాత ఆందోళన

విశాలాంధ్ర - భట్టిప్రోలు : వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా కురుస్తున్న వర్షాలకు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో ఖరీఫ్‌ను పురస్కరించుకుని 14, 950 ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి అటు ప్రకృతి వైపరీత్యాలు ఇటు తెగుళ్ళ బారి నుంచి వరి పంటను కాపాడుకుంటూ వచ్చామని వరి కంకులు పాలు పోసుకునే దశలో వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు రైతాంగానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మండలంలో కురుస్తున్న వర్షాలకు వరి పైరు తలలు ఒరిగిపోతున్నాయని వర్షాలకు గాలులు తోడైతే పంట నేలవాలే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరి పంటను నష్ట పోతున్నామని ఈ ఏడాది ప్రకృతి అనుకూలంగా ఉందని అనుకుంటున్న తరుణంలో కురుస్తున్న వర్షాలు భయాందోళనకు గురిచేస్తున్నాయంటున్నారు. గురువారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి మాగాణి భూములలో వర్షంనీరు చేరింది. పైరు నేలవాలితే వర్షపు నీటిలో నాని దెబ్బతింటుందని రైతాంగం వాపోతున్నారు. ఆకాశం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తుండడంతో వరి సాగు చేసిన రైతులు గతంలో వచ్చిన ప్రకృతి వైపరీత్యాలను తలచుకుంటూ దిగాలు చెందుతున్నారు. ఎకరా వరి పంట సాగుకు ఇప్పటి వరకు రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు పెట్టుబడులు పెట్టామని రైతులు తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికలు అన్నదాత వెన్నులో వణుకు పట్టిస్తున్నాయి.

కొనసాగుతున్న నాడు-నేడు పనులు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మనబడి నాడు-నేడు పనులు ఏ ఆటంకం లేకుండా ముమ్మరంగా కొనసాగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.ప్రభాకర్ రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ కళాశాలల అభివృద్ధి కోసం నిధులు కేటాయించారన్నారు. అందులో భాగంగా పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.77.89 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో రూ.11.68 లక్షలు పేరెంట్స్ కమిటీ బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.6.89 లక్షలు వివిధ అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీలకు మరుగుదొడ్లు, ప్రిన్సిపల్ రూమ్, ఆఫీసు రూమ్, తరగతి గదుల మరమ్మత్తులు, బెంచీల రిపేర్లు, కరెంటు పనుల మరమ్మత్తులు జరుగుతున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలకు విచ్చేసిన ఏఈ కె.విశ్వనాథ్, డీఈ ఎం.విజయ్ కుమార్ కళాశాలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు.

నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట మండల కేంద్రంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అచ్చంపేట గ్రామంలో పర్యటిస్తూ అనారోగ్యంతో ఉన్న షేక్ సుభాని(పెద్దన్న)ను పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేశారు. గ్రామంలో వాణిజ్య, వర్తక వ్యాపార సంఘ నాయకులను, చిరు వ్యాపారులను మర్యాదపూర్వకంగా అనేకమందిని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో మంచి రోజులు వస్తాయని వారికి భరోసా ఇచ్చారు. మాదిపాడు గ్రామంలో కొమ్మాలపాటి గ్రామ కమిటీ నాయకులతో గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్రగొర్ల వెంకటరమణ గృహంలో సమావేశమై పార్టీకి పూర్వ వైభవం తేవాలని వారికి దిశ దశ నిర్దేశించారు. పార్టీలో ప్రతిఒక్కరూ ఒక సైనికుల్లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదా సీతారామయ్య తండ్రి మాదా కోటేశ్వరరావు మరణించగా ఆయన భౌతిక కాయానికి కొమ్మాలపాటి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, మేకపాటి గిరిబాబు, నల్లమేకల వెంకటేశ్వరరావు, శివరాత్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించండి

విశాలాంధ్ర-శావల్యాపురం : సచివాలయంలో రోజువారీగా అందుకున్న అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డీఎల్ డీవో వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తలూరు గ్రామ సచివాలయాన్ని, అంగన్వాడి కేంద్రాలను ఎంపిడివోతో కలిసి శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులతో మట్లాడారు. అంగన్వాడీలో విద్యార్థుల హాజరు, పోషకాహార నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎల్ డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన విద్యను బోధించడం వల్ల విద్యార్థులు అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యేందుకు ఆసక్తి చూపిస్తారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలని టీచర్లకు, ఆయాలకు సూచించారు. పుస్తకాల వినియోగం ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పేరుమీన శీతారామయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ చెన్నంశెట్టి ప్రసాదు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్రం గోవిందు, దావులూరి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వేల్పూరులో ఫ్యామిలీ ఫిజీషియన్

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఫ్యామిలీ డాక్టర్ విధానం ఎంతో ఉపయోగకరమని పీహెచ్‌సీ డాక్టర్ వేమూరి వెంకట భాస్కర్ తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వేల్పూరు పంచాయతీలోని ఎంపీపీ పాఠశాల వద్ద వైద్య ఆరోగ్య అధికారులు వైద్య శిభిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు పెద్దఎత్తున విచ్చేసి జ్వరం, దగ్గు, జలుబు, నొప్పులు వంటి వాటికి మందులు తీసుకున్నారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికే పరిమితమైన వారిని, గర్భిణులు, బాలింతల ఇళ్లకే వెళ్లి వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ బీపీ, షుగర్ టెస్టులు, గర్భిణులతో పాటు 14 రకాల పరీక్షలు నిర్వహించి 67 రకాల మందులు అందించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. 65 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో 104 డాక్టర్ శ్రీకాంత్, ఏఎన్ఎం అమరలింగేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు కమల, దయామణి, జయమణి, సింగమ్మ, పిచ్చమ్మ పాల్గొన్నారు.

ఆంధ్ర హాస్పటల్‌లో గుండెకు అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): విజయ వాడ ఆంధ్రహాస్పటల్స్ చిన్నారుల గుండెకు అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అతి క్లిష్టమైన కవాట సమస్యలున్న చిన్నారులకు విజయవంతంగా శస్త్ర చికిత్స చేసినట్లు డాక్టర్ పీవీ.రామారావు తెలియజేశారు. శుక్రువారం హార్ట్ అండ్ బ్రెయిన్ ఆంధ్రహాస్పటల్‌లో విలేకరుల సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రహాస్పటల్స్ హీలింగ్ లిటిల్ హార్ట్స్, యుకే చారిటీ సౌజన్యంతో 24వ ఉచిత గుండెకు శస్త్ర చికిత్స క్యాంపు విజయవంతగా పూర్తి చేశామన్నారు. ఈ వైద్య బృందంలో వైద్యులు విక్రమ్, దిలీప్, ప్రేమ్ వేణుగోపాల్, సరఫరాజ్ రహీమాన్, మహమ్మద్, డెబోరాహ్, సౌమ్య, రాజేంద్రన్, తదితరలు విదేశాలు నుంచి వచ్చి అత్యంత క్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సలు చేశామన్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఇప్పటి వరకు 24 సార్లు ఉచిత గుండె ఆపరేషన్ల క్యాంపు నిర్వహించారన్నారు.